

బాపూజీనగర్‌లో కంచి ముదిరాజ్ నిర్వహించిన అమ్మవారి ఫలాహారం బండి ఊరేగింపులో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్



రాంనగర్‌లోని పోచమ్మ ఆలయంలో ఎంపీ కె.లక్ష్మణ్, అడిక్‌మెట్ కార్పొరేటర్ సునీత, బీజేపీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్



ముషీరాబాద్‌లో ఫలహారం బండి ఊరేగింపులో నృత్యం చేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ నేత అరవింద్‌కుమార్ యాదవ్

తొట్టెలు, ఫలహారం బండ్ల ఊరేగింపు



ముషీరాబాద్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు కార్తిక్ యాదవ్ నిర్వహించిన అమ్మవారి ఫలహారబండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి, రామేశ్వర్‌గౌడ్

బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో తొట్టెలు, ఫలహారం బండ్ల ఊరేగింపు డప్పుల దరువులు, పోతరాజుల నృత్యాలు, కళాకారుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా జరిగాయి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ముఠాగోపాల్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎంపీలు డాక్టర్ కె.లక్ష్మణ్, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కవిత, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, కార్పొరేటర్లు తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, తొట్టెలు, ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు.

– ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం, జూలై 21 (ఆంధ్రజ్యోతి)



రాంనగర్‌లో జరిగిన బోనాల వేడుకల్లో కార్పొరేటర్ కె.రవిచారి దంపతులు



భరత్‌నగర్‌లో శ్రీకాంత్ నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్‌ఎస్ నేతలు



సిద్ధార్థ ముదిరాజ్ ఆధ్వర్యంలో పటేల్‌నగర్‌లో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు అమృత, పద్మ, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ



నల్లకుంటలో నిర్వహించిన తొట్టెలు ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ సెంట్రల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కుమార్, తదితరులు



కాచిగూడ డివిజన్‌లో యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు..



రాంనగర్‌లో అమ్మవారి ఆలయంలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహా, నాయకులు శ్రీధర్‌రెడ్డి, దీన్‌దయాల్‌రెడ్డి, ఉమాకాంత్



నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు చేసిన టీపీసీసీ కార్యదర్శి అజయ్‌కుమార్, టీపీసీసీ ఓబీసీ సెల్ అడ్వైజర్ శ్రీధర్‌రావు, తదితరులు



గాంధీనగర్ డివిజన్ బాపూనగర్‌లో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్



భరత్‌నగర్‌లో ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న బీఆర్‌ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్, తదితరులు



గాంధీనగర్ డివిజన్‌లో ఫలహారం బండి ఊరేగింపు సందర్భంగా కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యాదగిరిగౌడ్, సుబ్బారావును సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ బాబ్జి



ముషీరాబాద్ మహాకాళి ఆలయంలో పూజలు నిర్వహించిన కాంగ్రెస్, బీజేపీ నేతలు



మహాత్మానగర్‌లో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజ్జి కనకేష్‌కుమార్



రాంనగర్ డివిజన్ దయానంద్‌నగర్‌లో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, నరేష్

భక్తులకు ఇబ్బందులు రానివ్వను

- భవిష్యవాణిలో కుమారి స్వర్ణలత



ముషీరాబాద్ మహాకాళి ఆలయంలో పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి చెప్తున్న కుమారి స్వర్ణలత

ముషీరాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): నా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ రానివ్వనని కుమారి స్వర్ణలత తెలిపారు. సోమవారం ముషీరాబాద్ మహాకాళి దేవాలయంలో ఆమె పచ్చికుండపై నిలబడి భవిష్యవాణిని వినిపించారు. 'నా ప్రజలందరిని చల్లగా కాపాడుకుంటా, సుఖసంతోషాలతో ఉంచితాను' అని అన్నారు. ఈ ఏడు వర్షాలు సంమృద్ధిగా కురుస్తాయని పేర్కొన్నారు. కొంతమంది నియమనిష్టలు పాటించకుండా పూజలు చేస్తున్నారని, అలా చేసి తన కోపానికి గురికావొద్దని హెచ్చరించారు. తాను సంతోషంగా ఉండాలంటే గడప గడప నుంచి సాకపెట్టి, ఐదు వారాలు పూజలు చేయాలని పేర్కొన్నారు, దన్వంతరి హోమం, దుర్గా సప్తసతి హోమం చేయాలని అప్పుడే శాంతిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వై.చంద్రమౌళి, దేవాదాయ శాఖ ఈవోలు మహేందర్‌కుమార్, సత్యనారాయణ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, బీఆర్‌ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, పార్టీ నాయకులు శివముదిరాజ్, వంగాల నిర్సింగ్‌రావు, బాలరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, పట్నం నాగభూషణం గౌడ్, లింగంగుప్తా, తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట మహాకాళి ఆలయంలో భవిష్యవాణి



భవిష్యవాణి వినిపిస్తున్న విజయ్‌కుమార్

రాంనగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో మహాకాళి ఆలయం వద్ద ఏర్పుల విజయ్‌కుమార్ సోమవారం భవిష్యవాణి వినిపించారు. ఈ యేడు వర్షాలు బాగా పడతాయని, అమ్మవారికి 5 వారాలు సాకలు పెట్టాలని, బుర్జుగల్లీలోని హనుమాన్ ఆలయం నిర్మాణం చేయించాలని, అడ్డంకులు లేకుండా తాను చూస్తానని భవిష్యవాణి వినిపించారు.

కనకాల కట్టమైసమ్మ ఆలయ ఘటోత్సవం



ఘటాన్ని ఉరేగింపుగా తీసుకెళ్తున్న గౌతమ్‌కుమార్ పటేల్

కవాడిగూడ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ దేవాలయం వద్ద సోమవారం ఆలయ ఫౌండర్ చైర్మన్ గోల్కొండ గౌతమ్‌కుమార్ పటేల్ ఘటోత్సవం నిర్వహించారు. అంతకుముందు స్థానికంగా ఉన్న పింగళి వెంకట్రామిరెడ్డి ఫంక్షన్‌హాలులో ఘటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి బ్యాండ్ మేళాలతో ఉరేగింపుతో ఆలయ ప్రవేశం చేశారు. అనంతరం మధ్యాహ్నం అమ్మవారి దేవాలయంలో పూజారి బలిహరణలు జరిపి, ఉరేగింపుగా హుస్సేన్‌సాగర్‌లోని గంగాదేవికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు మండపంలో అమ్మవారిని అవాహన చేసి కల్యాణం నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు కుమారి స్వర్ణలతతో రంగం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోతరాజుల విన్యాసాలు. భారీ తొట్టెలు ఉరేపింపు. ఫలహారం బండ్ల ఉరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాంబశివరావు, ఆలయ ప్రధాన అర్చకులు సాత్విక్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ సతీష్, జంటనగరాల భక్తులు పాల్గొన్నారు.

నేడు నగర గ్రంథాలయ సంస్థలో బోనాలు

చిక్కడపల్లి, జూలై 21(ఆంధ్రజ్యోతి): బోనాల ఉత్సవాలను మంగళవారం ఉదయం చిక్కడపల్లిలోని నగర కేంద్రగ్రంథాలయ సంస్థ ఆవరణలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్ కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాలలో గ్రంథాలయ శాఖ ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు.

బోనాల సందర్భంగా వైన్‌షాప్‌ల వద్ద రద్దీ

చిక్కడపల్లి, జూలై 21(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా గాంధీనగర్ డివిజన్ పరిధిలోని నాలుగు వైన్‌షాప్‌లలో గత మూడు రోజులుగా విపరీతమైన రద్దీ కనిపించింది. బోనాల పండుగకు గతంలో రెండు రోజులపాటు వైన్‌షాప్‌లు మూసి ఉంచేది. గత ఏడాదిలాగే ఈసారి కూడా వైన్‌షాప్‌లు యథావిధిగా తెరిచి ఉంచి మద్యం విక్రయాలు సాగించారు. పండుగకు ముందు రోజు శనివారం సాయంత్రం నుంచి నాలుగు షాప్‌ల ముందు వందల మంది మద్యం కొనుగోలు చేయడానికి బారుదీరారు.

గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

బర్కత్‌పుర, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌పై తీవ్ర అనారోగ్యంతో పడిపోయిన గుర్తుతెలియని వ్యక్తిని పోలీసులు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాచిగూడ పీఎస్ ఎస్‌ఐ డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం. 45 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి నింబోలిఅడ్డ వద్ద తీవ్ర అనారోగ్యంతో ఫుట్‌పాత్‌పై పడిపోవడంతో అతన్ని ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున చనిపోయాడని తెలిపారు. మృతుడి శరీరంపై నీలిరంగు షర్ట్, నలుపురంగు ప్యాంటు ఉందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైలు ప్రయాణికురాలి రూ. 80 వేలు చోరీ

బర్కత్‌పుర, జూలై 21 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి నగదు ఉన్న బ్యాగును దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర ఆకోలాకు చెందిన బద్రునీషా (45) జైపూర్ - కర్నూలు ఎక్స్‌ప్రెస్ రైలులో కాచిగూడకు వస్తున్నాడు. ధర్మాబాద్ వద్ద ఆమె బ్యాగును దొంగలు తస్కరించారు. ఆ బ్యాగులో 80 వేల నగదు, ఒక సెల్‌ఫోన్ ఉంది. బాధితురాలు సోమవారం కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

● తప్పిపోయిన ఇద్దరు చిన్నారులు..



ముషీరాబాద్ మెట్రోస్టేషన్ వద్ద ఇద్దరు చిన్నారులు తప్పిపోయి ముషీరాబాద్ పోలీసులకు దొరికారు. వీరు ప్రస్తుతం పోలీసుల సమక్షంలో ఉన్నారు. గాంధీనగర్‌వాసులుగా పోలీసులు గుర్తించారు. తల్లిదండ్రులకు అప్పగిస్తామని ఎస్‌ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.

- రాంనగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి)



బీపీ చెక్ చేస్తున్న ఏఎన్‌ఎం విజయ్‌కుమారి

మహాకాళి ఆలయం వద్ద వైద్య శిబిరం

ముషీరాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సందర్భంగా ముషీరాబాద్ మహాకాళి ఆలయం వద్ద సోమవారం ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు కొందరు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో బీఆర్‌ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, నాయకులు డి.శివముదిరాజ్, గోక నవీన్, ముషీరాబాద్ మహాకాళి దేవాలయ కమిటీ చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీసీల హక్కుల సాధనకు ఏకీకృతమవ్వాలి

- ఎంఏఎస్‌ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్సింహ బెస్త

నల్లకుంట, జూలై 21(ఆంధ్రజ్యోతి): బీసీల హక్కుల సాధనకు, రాజ్యాధికారం కోసం ఏకీకృతమవాల్సిన అవసరం ఉందని మన ఆలోచన సాధన సమితి (ఎంఏఎస్‌ఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పూస నర్సింహ బెస్త అన్నారు. సోమవారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మన ఆలోచన సాధన సమితిని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు. సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్‌రావు నేతృత్వంలో రాష్ట్రంలో బీసీలలో చైతన్యం తీసుకురావడానికి రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

ఉచిత ఫిజియోథెరపీ

బర్కత్‌పుర, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జంటనగరాలలోని పేదలు, వృద్ధులు, అనాథలకు, దివ్యాంగులకు ఉచిత ఫిజియోథెరపీ చికిత్సను అందిస్తున్నామని హ్యూమానిటి ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండా శ్రీనివాస్‌రావు తెలిపారు. మోకాళ్లు, నడుము, మెడ, భూజాలు, మడిమ నొప్పులకు పక్షవాతానికి, కీళ్ల నొప్పులకు ఆధునిక పరికరాలతో ఉచిత చికిత్స అందిస్తున్నామని తెలిపారు. కాచిగూడ, నల్లకుంటలో ఉన్న తమ సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సెంటర్లకు రాని పేదలకు మొబైల్ ఫిజియోథెరపీ సేవలు కూడా అందిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9949238492లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

● బండారు దత్తాత్రేయకు సన్మానం



హరియాణా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పదవి కాలం పూర్తయిన సందర్భంగా సోమవారం రాంనగర్‌లోని ఆయన నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు రాజీరెడ్డి ఆయనకు శాలువాకప్పి సత్కరించారు.

- రాంనగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి)

కనకాల కట్టమైసమ్మకు టీడీపీ నేతల పూజలు



కనకాల కట్టమైసమ్మ ఆలయం వద్ద టీడీపీ నేతలు సాయిబాబా, తదితరులు

రాంనగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారిని టీడీపీ ఉమ్మడి ఏపీ దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్, టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.సాయిబాబా సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, రెండు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని అమ్మవారికి పూజలు చేసినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకుని అర్చన, అభిషేకం చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు నల్లెల కిషోర్, బాల్‌రాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్ కుమార్, భానుప్రకాష్, బి.రాజు, సుక్రవేది, కృష్ణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- టీఎస్‌జేఏ వ్యవస్థాపక అధ్యక్షుడు యాదగిరి



సమావేశంలో నినాదాలు చేస్తున్న టీఎస్‌జేఏ నేతలు

రాంనగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎస్‌జేఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో టీఎస్‌జేఏ ద్వితీయ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, హెల్త్ కార్డులు, రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్‌పాస్, ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామ్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొరివి సతీష్, నాయకులు దుర్గం బాలు, జి.రాము, రాఘవేందర్ యాదవ్, రామకృష్ణారెడ్డి, నరసింహులు, కొలిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ విధానాలకు మల్లికార్జున్‌ఖర్గే వ్యతిరేకం

- మాజీ ఎంపీ వి.హనుమంతరావు

నల్లకుంట, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ప్రజాసంక్షేమమే ధ్యేయంగా, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ విధాలకు వ్యతిరేకంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పని చేస్తున్నారని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పేర్కొన్నారు. సోమవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే జన్మదినం పురస్కరించుకుని తన నివాసంలో వీహెచ్ కాంగ్రెస్ నేతల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, దిడ్డి రాంబాబు, నాయకులు గడ్డం శ్రీధర్‌గౌడ్, రామ్మోహన్‌రావు, యూత్ కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మోతె రోహిత్, తదితరులు పాల్గొన్నారు.



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే జన్మదినం సందర్భంగా బాగ్‌అంబర్‌పేటలో చిన్నారుల మధ్య కేక్‌ను కట్ చేస్తున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అనిల్‌కుమార్ -(రాంనగర్, ఆంధ్రజ్యోతి)



బాగ్‌అంబర్‌పేటలోని తన నివాసంలో కేక్ కట్ చేస్తున్న వీహెచ్

కరాటే బెల్ట్‌లు, సర్టిఫికెట్లు ప్రదానం

బర్కత్‌పుర, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఉత్తీర్ణులైన 50 మంది విద్యార్థులకు కాచిగూడలోని అకాడమీ కార్యాలయంలో కరాటే బెల్ట్‌లను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కరాటే బెల్ట్‌లు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ గోపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, కరీం, అమృతారెడ్డి, సంతోషిణిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కరాటే బెల్ట్‌లు, సర్టిఫికెట్లు సాధించిన విద్యార్థులతో అతిథులు